
సాక్షి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

మంగళవారం, 15, జూలై, 2025



సోమశిలకు 2863 క్యూసెక్కుల వరద

సోమశిల: జలాశయానికి 2,863 క్యూసెక్కుల వరద వస్తోంది. సోమవారానికి జలాశయంలో 28.280 టీఎంసీలు ఉన్నాయి. డెల్టా, ఉత్తర, దక్షిణ కాలువలకు 3525 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రా)	రూ.1,01,400
22 క్యారెట్ల ఆర్నమెంట్ (గ్రా)	రూ.9,170
మూడు శాతం జీఎస్టీతో	రూ.9,445
నవర (8 గ్రాములు)	రూ.75,560

వాతావరణం

గరిష్టం/కనిష్టం 38.1 /29.7

జిల్లాలో మంగళవారం వాతావరణం పాక్షికంగా మేఘావృతంగా ఉంటుంది. అక్కడక్కడ చిరు జల్లులు కురిసే అవకాశం ఉంది. గాలిలో తేమ 44 శాతంగా నమోదైంది.

రాష్ట్రంలో రాక్షస పాలన

- మాజీమంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంట్లో విధ్వంసం సైకోయిజం
- పోలీసులు వ్యవహరిస్తున్న తీరు అమానవీయం
- ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ మంత్రి అనిల్
- ఇంట్లో ఉండి ఉంటే నన్ను, నా బిడ్డను చంపేసే వారు : ప్రసన్న



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ప్రసన్నకుమార్‌రెడ్డి, చిత్రంలో అనిల్‌కుమార్‌యాదవ్, పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డి, ఆనం విజయకుమార్‌రెడ్డి తదితరులు

నెల్లూరు (బారకాసు): ఈవీఎంల ద్వారా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏడాదిగా రాక్షస పాలన సాగిస్తోందని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీమంత్రులు అనిల్‌కుమార్‌యాదవ్ విమర్శించారు. ఆ రోజు ఇంట్లో ఉంటే తనను, తన కుమారుడిని చంపేసే వారని నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో పోలీసులు వ్యవహరిస్తున్న తీరు అమానవీయంగా, అప్రజాస్వామ్యంగా ఉందని మండిపడ్డారు. సోమవారం నెల్లూరులోని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై జరిగిన దాడిని చూసి రాష్ట్రం ఒక్కసారిగా ఉలికి పడిందన్నారు. ప్రజాస్వామ్యంలో ఎక్కడా ఎప్పుడూ ఇలాంటి ఘటనలు జరగలేదని, ఇప్పుడు ఈ దాడి గురించి ప్రజలు చర్చించుకుంటున్నారని చెప్పారు. మారణాయుధాలతో వచ్చిన టీడీపీ గూండాలు ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంట్లో ఉండి ఉంటే హతమార్చే వారని ప్రతి ఒక్కరికీ అర్థమవుతుందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వైఎస్సార్‌సీపీ నేతలపై అక్రమ కేసులు, వారి ఇళ్లపై దాడులు చేస్తూ టీడీపీ నేతలు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఈ నెల 7వ తేదీ దాడి జరిగితే కనీసం ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయకుండా ఆరు రోజుల తర్వాత గుర్తుతెలియని వ్యక్తులని కేసు నమోదు చేయడం చూస్తే పోలీసులు వ్యవహరిస్తున్న తీరుకు అద్దం పడుతుందన్నారు. గతంలో టీడీపీ కార్యాలయంపై వల్లభనేని వంశీ దాడిని ప్రోత్సహించారని ఆయనపై కేసు నమోదు చేసి నాలుగు నెలల పాటు రిమాండ్‌కు పంపారని అని గుర్తు చేశారు.

రాజ్యాంగం అపహాస్యం : అనిల్

టీడీపీ ఈ రాష్ట్రంలో రాక్షస పాలన సాగిస్తూ వైఎస్సార్‌సీపీ నేతలపై అక్రమ కేసులు పెడుతూ, వారి ఆస్తుల విధ్వంసానికి పాల్పడుతూ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తుందని మాజీమంత్రి అనిల్ కుమార్‌యాదవ్ మండిపడ్డారు. ప్రసన్నకుమార్‌రెడ్డిని హతమార్చేందుకే టీడీపీ గూండాలు ఆయన ఇంట్లోకి చొరబడ్డారన్నారు. దాడికి సంబంధించి అన్ని ఆధారాలు ఇచ్చి కేసు నమోదు చేయమని కోరినా, ఎఫ్ఐఆర్‌లో ఎవరి పేర్లు లేకుండా పోలీసులు కేసు నమోదు చేసిన తీరు దుర్మార్గమన్నారు. ఒక మాజీమంత్రికే ఈ జిల్లాలో రక్షణ లేకపోతే ఇక సామాన్య ప్రజలకు ఇంకెక్కడ రక్షణ ఉంటుందన్నారు. కృష్ణా జిల్లా గుడివాడలో ఆ జిల్లా ప్రథమ పౌరురాలు, బీసీ మహిళ జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారికపై టీడీపీ, జనసేన గూండాలు విచక్షణా రహితంగా మారణాయుధాలతో దాదాపు ఒకటిన్నర గంటసేపు దాడి జరిగితే అధికారంలో ఓ మంత్రి, బీసీ నేత ఖండించకపోగా ఆయన మాట్లాడిన భాష, ఆమెను మహానటి అని వ్యాఖ్యానించడం సిగ్గు చేటని విమర్శించారు. అదే కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఒకటిన్నర సంవత్సరం నుంచి నానా రకాల భాషలు మాట్లాడుతూ, అరాచకాలు చేస్తూ, ఒక ఇంటిని కూల్చేయి చ్చు. 'మాజీ మంత్రుల్ని, ఎమ్మెల్యేలను వాడు, వీడు, పశువులు, ఆంబోతులు' అని అంటే మాత్రం అమాయకురాలా?. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి జనసేన ఇన్‌చార్జి కోట వినుత మాజీ డ్రైవర్ శ్రీనివాసులు దారుణ హత్య ఎంతో కలకలం సృష్టించిన విషయం అందరికి తెలిసిందేనన్నారు. ఈ ఘటన ఏమాత్రం కూటమి ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు.

- నెల్లూరురూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లోకి వచ్చినప్పుడు విమర్శలు సహజమని, విమర్శలు చేసినప్పుడు తిరిగి విమర్శించాలే తప్ప దాడుల సంస్కృతి సరికాదన్నారు. అధికారంలో ఉన్నామన్న అహంకార ధోరణితో ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి వ్యవహరించడం దారుణమన్నారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా రాజకీయ చరిత్ర కలిగిన నలపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి కుటుంబమన్నారు. ప్రసన్నకుమార్‌రెడ్డిని చంపేయాలని దాడి చేశారని, ఆయన తల్లిని భయభ్రాంతులకు గురి చేశారని ఇది అత్యంత దుర్మార్గమన్నారు.

నన్ను, నా కుమారుడ్ని చంపేసేవారు: ప్రసన్న

ప్రశాంతిరెడ్డి గురించి ఎక్కడా తాను వ్యక్తిగతంగా మాట్లాడలేదని మాజీమంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. తనను, తన కుమారుడిని చంపాలని 200 మంది టీడీపీ గూండాలను పంపి నా ఇల్లును ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ధ్వంసం చేయించిందన్నారు. ప్రశాంతిరెడ్డి ఈ మధ్య ప్రెస్‌మీట్ పెట్టి అప్పుల్లో, పర్సంటేజీల్లో, లంచాల్లో ప్రసన్నకుమార్‌రెడ్డి పీజీ చేశాడని నా గురించి వ్యక్తిగతంగా ఆరోపణలు చేసిందన్నారు. దీంతో తాను కూడా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి సంబంధించి కొన్ని వాస్తవాలు మాట్లాడానని చెప్పారు. దీన్ని జీర్ణించుకోలేకనే విధ్వంసానికి తెగబడ్డారన్నారు. ఇది టీడీపీ రెడ్‌బుక్ పాలనకు నిదర్శనమన్నారు. నా ఇంటిపై దాడికి సంబంధించి పోలీసులకు అన్ని ఆధారాలు ఇచ్చినా కేసు నమోదు చేయని పోలీసులు చివరకు గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారని తూతూ మంత్రంగా కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నారన్నారు. ప్రశాంతిరెడ్డి నాపై ఫిర్యాదు ఇచ్చిన రెండు గంటల్లోనే పోలీసులు కేసు నమోదు చేశారని, పోలీసుల వ్యవహార శైలి ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఏపీపీఎస్సీ పరీక్షలను పక్కాగా నిర్వహించాలి

- డీఆర్‌ఓ హుస్సేన్‌సాహెబ్



మాట్లాడుతున్న డీఆర్వో హుస్సేన్‌సాహెబ్

నెల్లూరురూరల్: ఏపీపీఎస్సీ పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా పక్కాగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని డీఆర్వో హుస్సేన్‌సాహెబ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని డీఆర్వో చాంబర్‌లో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మూడు నోటిఫికేషన్లకు సంబంధించి నిర్వహిస్తున్న లెక్చరర్ పోస్టుల పరీక్షల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో డీఆర్వో సమీక్షించారు. డీఆర్వో మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు లెక్చరర్ పోస్టుల పరీక్షలకు జిల్లాలో ముత్తుకూరు రోడ్డులోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాల, పొట్టేపాళెంలోని అయాన్ డిజిటల్ జోన్, కడనూతలలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలను పరీక్ష కేంద్రాలుగా ఎంపిక చేసినట్లు చెప్పారు. ఉదయం 9 గంటలు, మధ్యాహ్నం 2 గంటల తరువాత అభ్యర్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించబోమని చెప్పారు. అభ్యర్థులు గంట ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయాలని, అభ్యర్థులకు సరిపడా ఆర్టీసీ బస్సులు నడపాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్యారోగ్య సిబ్బందిని ఏర్పాటు చేయాలని వైద్యాధికారిని ఆదేశించారు. తాగునీరు ఏర్పాటు చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో చేపట్టాల్సిన ఏర్పాట్లపై చీఫ్ సూపరింటెండెంట్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావొద్దని తెలిపారు. ఈ సమావేశంలో ఏపీపీఎస్సీ అధికారులు ప్రసాద్‌కుమార్, ఎం.శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

17న వెంగమాంబకు నెల పొంగళ్లు

దుత్తలూరు: మండలంలోని నర్రవాడలో కొలువైన వెంగమాంబ పేరంటాలకు ఈ నెల 17వ తేదీ నెల పొంగళ్ల కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ ఉషశ్రీ సోమవారం తెలిపారు. బ్రహ్మోత్సవాల సమయంలో వెంగమాంబ దంపతుల కల్యాణం జరిగిన నాటి నుంచి 30వ రోజు ఈ నెలపొంగళ్లు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అదే రోజు సమరసత ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమ్మవారికి ఆషాడం సారె సమర్పిస్తారని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

పంటలకు ఎరువుల కొరత లేకుండా చర్యలు



యూరియా దిగుమతిని పరిశీలిస్తున్న సత్యవాణి

కోవూరు: జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో వరి, ఇతర పంటలు సుమారు 1.50 లక్షల హెక్టార్లలో సాగు జరుగుతోందని, అవసరమైన యూరియా సరఫరా నిరాటంకంగా సాగుతోందని జిల్లా వ్యవసాయ అధికారి పి. సత్యవాణి తెలిపారు. సోమవారం ఆమె పడుగుపాడు రేక్ పాయింట్ వద్ద యూరియా దిగుమతి తీరును పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ సీజన్ ప్రారంభంలోనే ఎరువుల అవసరాలను అంచనా వేసి ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు నివేదికలు అందిస్తూ యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రస్తుత సీజన్‌కు 47,588 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటి వరకు 32,714 మెట్రిక్ టన్నులు ఏప్రిల్ నుంచి రైతులకు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. కోవూరు, నెల్లూరు వ్యవసాయ డివిజన్ పరిధిలో వరి ఇప్పటికే చిరుపొట్ట దశకు చేరినట్లు, కావలి, ఆత్మకూరు, పొదలకూరు డివిజన్లలో వరి నాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నట్లు వివరించారు. సోమవారం పడుగుపాడు రేక్ పాయింట్ ద్వారా జిల్లాకు ఎన్ఎఫ్‌సీఎల్ యూరియా 1,850 మెట్రిక్ టన్నులు వచ్చాయి. అందులో 850 మెట్రిక్ టన్నులు ప్రైవేట్ డీలర్ల ద్వారా, 1,000 మెట్రిక్ టన్నులు మార్క్‌ఫెడ్ ద్వారా రైతు సేవా కేంద్రాలు, సహకార సంఘాల ద్వారా పంపిణీకి సరఫరా చేసినట్లు తెలిపారు. రైతులు ఎక్కువ యూరియా వాడడం వల్ల పురుగులు, తెగుళ్ల పెరగడం, సూక్ష్మ పోషక లోపాల కారణంగా దిగుబడిలో తగ్గుదల సమస్యలు తలెత్తుతున్నాయని హెచ్చరించారు. ముఖ్యంగా చిరుపొట్ట దశలో ఎకరాకు కనీసం 25 కిలోల పొటాష్ ఎరువు వాడాలని రైతులకు సూచించారు. ఆమె వెంట కోవూరు సహాయ వ్యవసాయ సంచాలకులు జి. అనిత ఉన్నారు.

అగ్రిగోల్డ్ భూముల్లో జామాయిల్ నరికివేత



వినతిపత్రం అందజేస్తున్న అసోసియేషన్ సభ్యులు

అనుమసముద్రంపేట: మండలంలోని జమ్మవరం గ్రామంలో చెరువు వద్ద ఉన్న అగ్రిగోల్డ్ భూముల్లో జామాయిల్ కర్రను అనంతసాగరం మండలం మినగల్లు గ్రామానికి చెందిన రమణారెడ్డి అనే వ్యక్తి నరికించి అమ్ముకుంటున్నాడని అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆరోపించారు. ఈ మేరకు సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ అనిల్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువు కట్ట మీద కంపకర్రను జమ్మవరం గ్రామానికి చెందిన ఓ టీడీపీ నాయకుడు పంచాయతీ అనుమతి లేకుండానే రమణారెడ్డికి అమ్మాడన్నారు. అతను కంపకర్రతో పాటు అగ్రిగోల్డ్ భూముల్లోని జామాయిల్ కర్రను సైతం కొట్టించి తరలించాడని చెప్పారు. సీఐడీ అటాచ్‌మెంట్‌లో ఉన్నటువంటి అగ్రిగోల్డ్ భూముల్లోని కర్రను ఎలా కొడతారని ప్రశ్నించారు. తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

కేసును పోలీసులు నీరు గార్చే కుట్ర



కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, అనిల్‌కుమార్‌యాదవ్, ఆనం విజయకుమార్‌రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు

- మా ఇంట్లో విధ్వంసం చేయించింది వేమిరెడ్డి దంపతులే
- మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి
- దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత



కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చేందుకు పార్టీ నేతలతో కలిసి వచ్చిన ప్రసన్నకుమార్‌రెడ్డిని గేటు వద్దే అడ్డగిస్తున్న పోలీసులు

నెల్లూరు (అర్బన్): 'నన్ను చంపించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వారి అనుచరులతో ఈ నెల 7వ తేదీ రాత్రి నా ఇంటిపై దాడి చేయించారని మాజీమంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి కలెక్టర్ ఆనంద్‌కు ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధించి తాను పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ కేసును నీరు గార్చే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ సోమవారం మాజీ మంత్రి పోలుబోయిన అనిల్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరురూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్‌రెడ్డి, ఇతర నాయకులతో కలిసి ప్రసన్నకుమార్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. మా ఇంటిపై దాడి జరిగినప్పుడు మా ఇంటిని పరిశీలిస్తున్న డీఎస్పీ పక్కనే ఉన్న నాల్గో నగర ఎస్‌హెచ్‌ఓ, తర్వాత రోజు ఏఎస్పీకి ఫిర్యాదు చేశానన్నారు. దాడి గురించి ఫిర్యాదు చేసిన కాపీని సెల్‌ఫోన్ వాట్సాప్ ద్వారా ఎస్పీ, ఏఎస్పీ, డీఎస్పీ, ఎస్‌హెచ్‌ఓ పంపానన్నారు. కొన్ని వీడియోల ద్వారా ప్రత్యక్షంగా దాడిలో పాల్గొన్న వారిని గుర్తించామన్నారు. కోడూరు కమలాకర్‌రెడ్డి, దువ్వూరు కల్యాణరెడ్డి, జెట్టి రాజగోపాల్‌రెడ్డి, ఇంత మల్లారెడ్డి, పెనుబల్లి కృష్ణచైతన్య, కొల్లు సుధాకర్‌రెడ్డి, సాయితేజ, బెల్లంకొండ విజయకుమార్‌పాటు అనేక మంది దాడిలో పాల్గొన్నారని తెలుపుతూ ఫిర్యాదు చేశానన్నారు. ఈ విషయాలను ఈ నెల 12న రాష్ట్ర డీజీపీకి రిజిస్టర్ పోస్టులో పంపానన్నారు. 7వ తేదీ దాడి జరిగితే 12వ తేదీన నా కంప్లెంట్ రిజిస్టర్ చేశారని తెలిపారు. అయితే తాను ఇచ్చిన పేర్లను, అనుమానితులను ఎఫ్ఐఆర్‌లో చేర్చలేదన్నారు. ఉద్దేశ పూర్వకంగా వేమిరెడ్డి దంపతులు, ఇతర అనుమానితులతో పోలీసులు కుమ్మక్కై కేసును నీరు గార్చే ప్రయత్నం చేశారని ఆరోపించారు. సంబంధిత పోలీసులపై చర్యలు తీసుకోవడంతోపాటు తాను ఇచ్చిన ఫిర్యాదులోని పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చి వారిపై హత్యాయత్నంతోపాటు చట్టపరమైన కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

కాకాణిని తీవ్రవాదిలా తీసుకువస్తారా?

- కోర్టుకు హాజరు పరచడంలో పోలీసుల అత్యుత్సాహం
- శాసనమండలిలో ఫిర్యాదు చేస్తా
- ఆంక్షలపై ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ ధ్వజం



భారీ బందోబస్తు మధ్య గూడూరు కోర్టుకు కాకాణిని తీసుకువస్తున్న పోలీసులు


చిల్లకూరు: మాజీమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని గూడూరు కోర్టులో హాజరు పరిచే క్రమంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారని, ఆయన్ను తీవ్రవాదిలా కోర్టుకు తీసుకు వచ్చారని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ ధ్వజమెత్తారు. గూడూరు రెండో పట్టణంలోని వైఎస్సార్‌సీపీ రూరల్ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో మేరిగ మాట్లాడుతూ నిరాధారమైన కేసుల్లో కాకాణిని పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి పలు కోర్టులకు తిప్పుతున్నారని విమర్శించారు. ఈ క్రమంలోనే మరో కేసులో ఆయన్ను ఇరికించి పోలీసులు పీటీ వారెంట్ వేసి గూడూరు కోర్టుకు హాజరు పరిచారని తెలిపారు. అందు కోసం 144వ సెక్షన్ అమల్లోకి తీసుకు వచ్చి రెండో పట్టణంలోని కోర్టుకు మూడు వైపులా ఉన్న దుకాణాలు మూసి వేయడం, పోలీసులను మోహరించడం చూస్తుంటే ఎందుకంత భయమో అర్థం కావడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్సార్‌సీపీ నేతలను ఇబ్బందులు గురి చేస్తున్నారని, అందులో భాగంగానే కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై అక్రమ కేసులు బనాయించారన్నారు. తాజాగా నెల్లూరులోని నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై గంజాయి మూకలతో దాడికి పాల్పడ్డారని, దీనిపై ఫిర్యాదు చేస్తే నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ అయిన తనను కూడా గూడూరు పోలీసులు కనీస అనుమతి ఇవ్వకుండా, కోర్టు ఆవరణలోకి వెళ్లకుండా ఎండలోనే గేటు బయట అడ్డుకున్నారన్నారు. ప్రజాస్వామ్యం చచ్చిపోతుందన్నారు. తనతోపాటుగా నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బయటకు వస్తే కేసులు బనాయిస్తామని హెచ్చరికలు చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. ఈ సమావేశంలో పట్టణ, రూరల్, చిట్టమూరు, కోట మండలాల కన్వీనర్లు బొమ్మిడి శ్రీనివాసులు, మల్లు విజయకుమార్‌రెడ్డి, సన్నారెడ్డి శ్రీనివాసులరెడ్డి, పల గాటి సంపత్‌కుమార్‌రెడ్డి, కోట మాజీ జెడ్పీటీసీ ఉప్పల ప్రసాద్‌గౌడ్, రాష్ట్ర యూత్ సెక్రటరీ కొండూరు సునీల్‌రెడ్డి, గూడూ రు ఎంపీపీ బూదూరు గురవయ్య, నాయకులు గొట్టి పాటి రవీంద్రరెడ్డి, కామిరెడి కస్తూర్‌రెడ్డి, ఓడూరు బాలకృష్ణారెడ్డి, బాబురెడ్డి, అట్ల శ్రీనివాసులరెడ్డి, యల్లా శ్రీనివాసులరెడ్డి, సాయిరెడ్డి, దీప్తి తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్

ANNAMACHARYA
INSTITUTE OF TECHNOLOGY & SCIENCES: TIRUPATI
(AUTONOMOUS)
(Accredited by NAAC in "A" grade, All Eligible UG Programs Accredited by NBA, New Delhi)
Venkatapuram (V), Karakambadi Road, Renigunta (M), Tirupati - 517 520, Chittoor (A.P)
APEAPCET/ECET/ICET/PGECET COUNSELING CODE : AITT
CATEGORY- B SEATS ADMISSIONS -2025-26
A few seats are available in 1st year B.Tech. / M. Tech. / MBA / MCA under Management Quota at this Institute.
B.Tech Courses: CSE, AIML, AIDS, CSE(Data Science), CSE (Cyber Security), CSIT, ECE, EEE, Mech Engg. and Civil Engg.
Eligible and interested candidates can approach the College office immediately along with relevant certificates. For details Contact : 9701591084.
Date: 14-07-2025
PRINCIPAL

ఉత్తర క్రియలు



జననం : 01-07-1946
మరణం : 01-07-2025
స్వర్గీయ శ్రీ దేవరపల్లి మాల్యాద్రిరెడ్డి గారు
శ్రీ ఇందిరా సీడ్స్, కావలి.
ప్రేమ, ఆప్యాయత, అనురాగాలకు, మంచికి, మానవత్వానికి మారుపేరైన మనసున్న మంచి మనిషి, మా ఇంటి వెలుగు
శ్రీ దేవరపల్లి మాల్యాద్రి రెడ్డి గారు
తేది 01-07-2025 మంగళవారం మ: 12.06 ని.లకు స్వర్గస్తులైనారు.
వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
కుటుంబ సభ్యులు
పెద్దకర్మ: తేది 17-07-2025 గురువారం ఉదయం 10.00 గం.లకు జలదంకి మండలం, జి.కె. అగ్రహారం లోని వారి స్వగృహము నందు జరుగును.
కావున బంధుమిత్రులకు తెలియజేయడమైనది.
గమనిక: సమయాభావం వలన పత్రికా ముఖంగా తెలియజేయడమైనది.



ధర్నా చేస్తున్న సచివాలయ గ్రేడ్-3 ఏఎన్ఎంలు

రీ కౌన్సెలింగ్‌లోనూ అన్యాయమే

- కలెక్టరేట్ వద్ద సచివాలయ ఏఎన్ఎంల ధర్నా

నెల్లూరు (అర్బన్): ఒక దఫా కౌన్సెలింగ్ జరిపి బదిలీలు చేసినా, ఉన్నతాధికారుల ఆదేశాలంటూ మళ్లీ రీ కౌన్సెలింగ్ నిర్వహించి తీవ్ర అన్యాయం చేశారని పెద్ద సంఖ్యలో సచివాలయాల గ్రేడ్-3 ఏఎన్ఎంలు సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం అసోసియేషన్ నాయకురాలు సుకన్య మాట్లాడుతూ నాలుగు నెలల క్రితం సచివాలయాల్లో పనిచేసే గ్రేడ్-3కి చెందిన 289 మంది ఏఎన్ఎంలకు గ్రేడ్-2 ఏఎన్ఎంలుగా ప్రమోషన్లు కల్పించి పీహెచ్‌సీల్లోని సబ్ సెంటర్లకు బదిలీ చేశారన్నారు. అయినప్పటికీ వారు అధికారులను మేనేజ్ చేసుకుని ప్రమోషన్ పొందిన ప్లేస్‌ల్లోకి వెళ్లకుండా పట్టణ ప్రాంతంలోనే సచివాలయాల్లో కొనసాగుతున్నారన్నారు. ప్రమోషన్లు పొందిన వారు తమ ప్రాంతాలను వదలకపోవడంతో బదిలీ అయిన తమకు కేటాయించిన పట్టణ ప్రాంతాలకు రాలేకపోయామన్నారు. అయితే ఇప్పుడు మళ్లీ రీ కౌన్సెలింగ్ జరుపుతూ పట్టణ ప్రాంతాల ఖాళీలను చూపడం లేదంటూ గ్రామీణ ప్రాంతాల్లోని ఖాళీలను మాత్రమే విడుదల చేశారన్నారు. ఈ క్రమంలో తాము గ్రామీణ ప్రాంతాల్లోని సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చిందన్నారు. అయితే పలువురు లంచాలు ఇచ్చి పట్టణ ప్రాంతాలకు కూడా బదిలీ అయ్యారన్నారు. ఉదాహరణగా కౌన్సెలింగ్ లిస్టులో చివరగా 457వ స్థానంలో ఉన్న ఓ సచివాలయం ఏఎన్ఎం మర్రిపాడు మండలం సింగనమల సచివాలయానికి ఆప్షన్ ఇచ్చిందన్నారు. అయితే ఆర్డర్ తీసుకునేటప్పుడు ఆశ్చర్యంగా ఆమె నెల్లూరు పట్టణంలోని రాజీవ్ గృహ కల్పకు మారిందన్నారు. ఇదేలా సాధ్యమయిందని ప్రశ్నించారు. చివరి వరుసలో 444 స్థానంలో ఉన్న మరో ఏఎన్ఎం అసలు కౌన్సెలింగ్‌లోనే పాల్గొన లేదన్నారు. అయితే ఆమెకు మాత్రం ఏకంగా నెల్లూరు నగరంలో పోస్టింగ్ ఇచ్చారన్నారు. ఇలా జరగడానికి పెద్ద ఎత్తున డబ్బులు మారడం, రాజకీయ నాయకుల పాత్రే కారణమని ఆరోపించారు. చిన్నచిన్న బిడ్డలున్న వారు, వితంతులు ఈ అసంబద్ధ కౌన్సెలింగ్ వల్ల తీవ్ర కష్టాలు పడుతున్నారన్నారు. అందువల్ల జరిగిన కౌన్సెలింగ్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమోషన్లు పొందిన వారు బదిలీ కాబడిన స్థానాలకు వెళ్లిన తర్వాతనే తమకు బదిలీలు జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో తేజ, భారతి, రమణమ్మ తదితర పలువురు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

బ్యాంక్‌లో అగ్నిప్రమాదం



మంటల్ని ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

నెల్లూరు(క్రైమ్): నెల్లూరు బృందావనంలోని కర్ణాటక బ్యాంక్‌లో అగ్నిప్రమాదం జరిగింది. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పడంతో ఆస్తి నష్టం తగ్గింది. అధికారుల సమాచారం మేరకు.. నెల్లూరు బృందావనంలో కర్ణాటక బ్యాంక్ ఉంది. ఇన్వర్టర్ బ్యాటరీ రూమ్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా సోమవారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. బ్యాంక్ నుంచి దట్టమైన పొగలు రావడాన్ని గమనించిన స్థానికులు అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించారు. నెల్లూరు లీడింగ్ ఫైర్‌మెన్ బాలాజీ గురుప్రసాద్ నేతృత్వంలో కె.చంద్రశేఖర్, మల్లికార్జున, మధులు ఫైరింజిన్‌తో మూడు నిమిషాల వ్యవధిలోనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. లేనిపక్షంలో భారీగా నష్టం వాటిల్లేది. బ్యాంక్ జనరల్ మేనేజర్ సీహెచ్ సతీష్ నుంచి అగ్నిమాపక సిబ్బంది వివరాలు సేకరించారు. ప్రమాదంలో రూ.3.5 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు వారు పేర్కొన్నారు.

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్ (లైవ్)	: 116
లేయర్ (లైవ్)	: 112
బ్రాయిలర్ చికెన్	: 210
బ్రాయిలర్ స్కిన్‌లెస్	: 234
లేయర్ చికెన్	: 190



సాక్షి Smart Economic Display Advertisement Feature

మోహన్‌రెడ్డి జ్యూయలర్స్‌లో
ఆషాఢం డిస్కౌంట్ సేల్
916 KDM BIS హాల్‌మార్క్
బంగారు ఆభరణములపై తరుగు కేవలం 4.99%
వడ్డాణాలు, లాంగ్‌హారాలు, నెక్‌లాకెట్స్, చౌకర్స్, గాజులు, నరుడ్లు, చైన్లు, బ్రాస్‌లెట్స్, నల్లపూసల దండలు, జుంకీలు, దాలర్లు, ఉంగరాలు, కమ్మలు మొదలగు ఆభరణాలపై కూలీలు లేవు...
916 KDM BIS హాల్‌మార్క్
రాళ్ల ఆభరణాలపై తరుగులు, కూలీలు, రాళ్ల ఛార్జీలు లేకుండా పొందే సువర్ణ అవకాశం.
వెండి వస్తువులపై తరుగు కూలీలు లేవు.
ప్రతి ఆదివారం షాపు తెరచి ఉండును
కాకర్లవారివీధి, చిన్నబజార్, నెల్లూరు.
Cell: 9393 770 990, Ph: 0861 - 2327549

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

ADMISSIONS

■ URE TRUST, Engineering Admissions Open-Tamil Nadu, Anna University Affiliated Colleges. B.Tech @ Rs. 49,000/ Year, ✆ 76610 00079, 83309 38836. [T-2504]

DIRECT FINAL YEAR

■ **Last Chance:** 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA Regular/lateral entry.9381287629 [T-2509]

REAL ESTATE

TO-LET

■ నెల్లూరు, రాజరాజేశ్వరి గుడి వెనుక, పోస్టల్ కాలనీ, 7వ వీధిలో మొదటి ఇల్లు 2BHK కార్ పార్కింగ్‌తో గవర్నమెంట్ ఉద్యోగులకు మాత్రమే అద్దెకు కలదు. సెల్ : 9030034522. [NA-7046]

SERVICES

GOLD FINANCE

■ బ్యాంకులలో వివిధ తాకట్టు సంస్థలలో ఉన్నవి బంగారు వేలం సమయానికి విడిపించి మార్కెట్ ధర ప్రకారం స్పాట్ క్యాష్ ఇవ్వబడును. ఫోన్ : 98851 82772, 62813 46878 [V- 6775]

WANTED

■ **Wanted Teachers to teach 6th** to 8th Classes. Full time. Salary : 15,000, Contact: 97051 56334, 84998 16075 [NA-7041]

■ **Wanted Natural Science,** Telugu Teacher (6 to 10) Sainadh School, Varadapuram, Podalakur (M), Cell : 9949988564 [NA-11331]

■ ప్రముఖ MNC కంపెనీలో వర్క్ చేయుటకు అనుభవం కలిగిన యువతీ యువకులు కావలెను. అర్హత:- డిగ్రీ, జీతం:- 20 వేల వరకు. సంప్ర:: 9908429239 [G-646]

■ అడ్మిషన్ డిపార్ట్‌మెంట్ నందు అనుభవం ఉన్న లేడీ టెలికాలర్స్ కావలెను. అర్హత. Any Degree, Salary : 10K to 12K+Inc (No Targets).Cell: 7993471557, 7989010987. [NA-24273]

■ కోవూరులోని మోక్షిత్ ఎంటర్ ప్రైజెస్‌కు కంప్యూటర్ నాలెడ్జి కలిగిన లేడి రిసెప్షనిస్ట్ కావలెను. Salary : Rs. 10 - 15 వేలు, Contact : 8660816560. [NA-2884]

■ ప్రముఖ ECOM కంపెనీలో పని చేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. Flipkart, Meesho వంటి వాటిలో పనిచేసే వారికి ప్రాధాన్యత. సెల్ : 78420 15550. [NA-7047]

■ **State Bank** అనుబంధ సంస్థలో ఉద్యోగ అవకాశాలు కలవు. విద్యార్హత : Inter +, Age : 23+, Salary : 12,000/- Contact : 77023 20574 [NA-139]

■ హోమ్ కేర్ & పర్సనల్ కేర్ ప్రొడక్టును ఎగ్జిక్యూటివ్ /సేల్స్ మార్కెటింగ్ చేయించుట కొరకు స్త్రీ/పురుష టీంలీడర్లు కావలెను.భవిష్యత్‌గొప్పగా ఉండాలనే కోరుకునే వారు మాత్రమే.79890 48868. [T-1829]

■ **Bsc** కెమిస్ట్రీ చదివి, ఒరిజినల్ సర్టిఫికెట్స్ కలిగిన 40 సంవత్సరముల లోపు యువకులకు ఉద్యోగ అవకాశం కలదు. సంప్ర: 94404 94026 [G-10247]

■ సెక్యూరిటీ గార్డులు కావలెను.నెల్లూరు ట్రంక్ రోడ్ ఏరియాలో పనిచేయుటకు. జీతము : 13,000/- నుండి 14,000/- వరకు. సంప్ర : 80994 44758, 72859 63951 [V- 3591]

■ కన్సల్టెన్సీ కాదు.VIPఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంటవారు,RMP& డాక్టర్స్ కావలెను. జీ: 15వేలు -40వేలు,ఫ్రీరూం+భోజనం.Hyd.7995365999 [HA-15998]

■ మా హాస్పిటల్‌కు క్రింది సిబ్బంది కావలెను. లేడీ నర్సులు : Qlf : GNM 1 సం॥ అనుభవం, లేడీ ఫార్మసిస్ట్ : Qlf : B.ఫార్మసీ /D.ఫార్మసీ, 1సం॥ అనుభవం, Contact : Dr. S. ఆండాళ్ భాస్కర్, లక్ష్మీ ఫెర్టిలిటీ సెంటర్, S2 సినిమా హాల్స్ ఎదుట, పొగతోట, నెల్లూరు. సంప్ర॥ 99088 54316. [NA-2883]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును. ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.

ప్రకటన గోరంత
స్పందన కొండంత

వినతులిచ్చి.. స్పందించాలని కోరి..

- కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక
- రికార్డు స్థాయిలో 555 అర్జీలు
- రెవెన్యూ శాఖవే అధికం



ఈ పాప పేరు కొలకాని కృప జ్యోతి. మర్రిపాడు మండలం పల్లవోలు గ్రామ వాసి. మంచానికే పరిమితమైంది. ప్రస్తుతం ఆమెకు రూ.6 వేలు పెన్షన్ వస్తుంది. తల్లి ధనమ్మ ఇంటి వద్దే ఉంటూ కుమార్తెను చూసుకుంటున్నారు. తండ్రికి మూడు నెలల క్రితం యాక్సిడెంట్ జరిగింది. ప్రస్తుతం అతను పనికి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. దీంతో పింఛన్ రూ.15 వేలకు పెంచాలని కలెక్టర్‌కు విన్నవించారు.



వినతిపత్రం అందజేస్తున్న ఎరుకల సేవా సంఘం జిల్లా నాయకులు

నెల్లూరు రూరల్: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీల సంఖ్య తగ్గడం లేదు. ప్రతి వారం పెరుగుతూనే ఉన్నాయి. సోమవారం నెల్లూరులోని కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ ఆనంద్, డీఆర్వో హుస్సేన్ సాహెబ్, డ్వామా పీడీ గంగాభవాని, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి సమస్యలు తెలుసుకున్నారు. ఈసారి రికార్డు స్థాయిలో 555 అర్జీలను ప్రజలు అందజేశారు. ఎక్కువగా రెవెన్యూ శాఖవి 215, మున్సిపల్ శాఖవి 43, సర్వేకు 48, పంచాయతీరాజ్ శాఖవి 53, పోలీసు శాఖవి 52, సివిల్ సప్లయ్స్‌వి 8 తదితరాలున్నాయి.

విద్యుత్ మీటర్లు ఇప్పించాలి

ఆరు సంవత్సరాల క్రితం పడారుపల్లి సప్తగిరి కాలనీలో కేఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్ కలువాయి శ్రీనివాస్‌రెడ్డి అనే బిల్డర్ దగ్గర అపార్ట్‌మెంట్లలో తొమ్మిది ఫ్లాట్లు కొనుగోలు చేశామని, అతను ఇప్పటికీ పూర్తి చేసి ఇవ్వలేదని కొనుగోలుదారులు ఫిర్యాదు చేశారు. వారు మాట్లాడుతూ బ్యాంక్ లోన్ పెట్టామని చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇంటి బాడుగలు భరించలేక కొంత మొత్తం వేసుకుని లిఫ్ట్, ట్రాన్స్‌ఫార్మర్, కరెంట్ మీటర్లు, ఫ్లోరింగ్ మిగతా రిపేర్లు చేయిద్దామంటే అతను తమపై పోలీస్ కంప్లైంట్ ఇచ్చారన్నారు. కరెంట్ మీటర్లు రానివ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. బాధితులు అశోక్‌రెడ్డి, పెళ్లూరు రవి, కృష్ణారెడ్డి, చంద్ర, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

- జిల్లాలో యూరియా దుర్వినియోగాన్ని అరికట్టలని బీజేపీ నేత మిడతల రమేష్ విజ్ఞప్తి చేశారు. అధికారులకు వినతిపత్రం అందించిన తర్వాత ఆయన మాట్లాడుతూ యూరియా నిల్వలు పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

రుణాలివ్వకపోవడం అన్యాయం



ధర్నా చేస్తున్న దళిత సంఘర్షణ సమితి నాయకులు

ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా రుణాలివ్వకపోవడం అన్యాయమని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లి అన్నారు. కలెక్టర్ వద్ద ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. మల్లి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో వారు అధిక వడ్డీలకు నగదు తెచ్చుకుని ఇబ్బందులు పడుతున్నారన్నారు. దళిత, గిరిజనులకు పథకాలు సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. దీంతో వారంతా ఆర్థిక సమస్యల్లో ఇరుక్కున్నట్లు చెప్పారు. తండల వ్యాపారస్తులు అధికార పార్టీ ఎమ్మెల్యేల పేరు చెప్పి దోచుకుంటున్నారని తెలిపారు. కె.శ్రీనివాసులు, బిల్ల మస్తానయ్య, జెడ్డా వాసు, రాజేశ్వరమ్మ, ఆర్.శ్రీనివాసులు, జె.శ్రీనివాసులు, మహిళలు పాల్గొన్నారు.

90 శాతం సబ్సిడీ ఇవ్వండి

కుల వృత్తుల వారికి ప్రభుత్వం 90 శాతం సబ్సిడీ రుణాలివ్వాలని ఎరుకల సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లగొండ్ల శివ వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ బాతుల పెంపకం, ప్లాస్టిక్ వైరుతో బుట్టలు అల్లడం తదితర వృత్తులపై అనేకమంది ఆధారి పడి జీవిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఆయా వృత్తులను గుర్తించి సబ్సిడీ రుణాలివ్వాలన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో నేతలు కట్ట రామారావు, బండి బుజ్జయ్య, కట్టా రమణయ్య, దేవరకొండ వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలంటూ..

20 ఏళ్లుగా సాగు చేస్తున్న వ్యవసాయ భూమిని కొందరు టీడీపీ నాయకులు ఆక్రమించుకోవాలని చూస్తున్నారని సైదాపురం మండలం చాగణం గ్రామానికి చెందిన మహిళలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిమ్మ సాగు చేస్తున్నామన్నారు. 23 ఎకరాల భూమికి సంబంధించి తమ పేరుపై ప్రభుత్వం ఎంజాయ్‌మెంట్ సర్టిఫికెట్ కూడా ఇచ్చిందన్నారు. కొంతమంది ఆక్రమించుకోవాలని చూస్తే హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకుని ఆర్డర్‌ను రెవెన్యూ అధికారులకు ఇచ్చామన్నారు. అయినా ఇది మా ప్రభుత్వం, మీ దిక్కున్న చోట చెప్పుకోండంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వాపోయారు. సువర్ణమ్మ, అనురాధ, పద్మమ్మ, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.



చాగణం గ్రామానికి చెందిన మహిళలు

పేకాట శిబిరానికి వెళ్తుండగా..

- చెట్టును ఢీకొన్న కారు
- ఒకరి మృతి, మరొకరికి తీవ్రగాయాలు



ఘటనా స్థలంలో కారు



లక్ష్మయ్య మృతదేహం

కందుకూరు: పేకాట పిచ్చి ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయేలా చేస్తే మరొకరు తీవ్రగాయాలతో ఆస్పత్రి పాలయ్యారు. ఈ ఘటన గుడ్లూరు మండలం పోట్లూరు వద్ద చోటుచేసుకుంది. క్షతగాత్రుడి బంధువుల కథనం మేరకు.. గుడ్లూరు మండలం దప్పళంపాడు గ్రామానికి చెందిన చెరుకూరి మాల్యాద్రి అనే వ్యక్తి ఆదివారం కందుకూరు కారు స్టాండ్‌లోని వాహనాన్ని సెల్ఫ్ డ్రైవింగ్ విధానంలో అద్దెకు తీసుకున్నాడు. అనంతరం అదే మండలం పరకొండపాడు గ్రామానికి చెందిన తూమాటి లక్ష్మయ్య (49)ను ఎక్కించుకుని గుడ్లూరు నుంచి తెట్టు వైపు బయలుదేరాడు. ఈ క్రమంలో కారు అర్ధరాత్రి అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లక్ష్మయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలిస్తుండగా చనిపోయాడు. తీవ్రగాయాలైన మాల్యాద్రిని మెరుగైన చికిత్స కోసం బంధువులు ఒంగోలు కిమ్స్‌కు తరలించారు.

అదే కారణమా?

ఈ ప్రమాదంపై పోలీసులు చెబుతున్న మాట ఒక విధంగా ఉండగా, మాల్యాద్రి బంధువులు చెప్పేది మరోలా ఉంది. మద్యం తాగి అధిక వేగంతో కారు నడపడం వల్ల చెట్టును ఢీకొన్నట్లు పోలీసులు చెబుతుంటే, పేకాట శిబిరానికి వెళ్తుండగా ప్రమాదం జరిగినట్లు మాల్యాద్రి బంధువులు చెబుతున్నారు. అతను ఆదివారం రామాయపట్నం ప్రాంతంలో జరిగే పేకాట శిబిరానికి పేకాటరాయుళ్లను తరలించాల్సి ఉంది. ఈ ప్రాంతంలో కొంతకాలంగా జరుగుతున్న శిబిరానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పేకాటరాయుళ్లను మాల్యాద్రి పికప్ చేసుకుని కారులో తీసుకెళ్లి వదిలిపెడతాడు. దీనికి నిర్వాహకులు అతడికి కారు బాడుగ ఇవ్వడంతోపాటు అదనంగా కొంత నగదును ఇస్తారు. ఈ క్రమంలోనే కందుకూరులో కారును అద్దెకు తీసుకుని వివిధ ప్రాంతాల నుంచి పేకాటరాయుళ్లను పికప్ చేసుకుని శిబిరానికి తరలించే క్రమంలో ప్రమాదం చోటు చేసుకుందని చెబుతున్నారు. కొంతకాలంగా ఈ శిబిరం భారీ స్థాయిలో నడుస్తోందని, అనేక కుటుంబాలు నాశనమవుతున్నాయని మాల్యాద్రి బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నా బాగోగులు
పట్టించుకోవడం లేదయ్యా



ప్రజల సమస్యలు వింటున్న ఎస్పీ కృష్ణకాంత్

- కుమారుడిపై వృద్ధుడి ఫిర్యాదు
- ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'
- వినతులు స్వీకరించిన ఎస్పీ

నెల్లూరు(క్రైమ్): 'నా కుమారుడు నరసింహ ఆస్తి రాయించుకుని నా బాగోగులు పట్టించుకోవడం లేదు. విచారించి న్యాయం చేయండి' అని ఆత్మకూరుకు చెందిన ఓ వృద్ధుడు కోరాడు. సోమవారం నెల్లూరులోని ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. జిల్లా వ్యాప్తంగా 118 మంది తమ వినతులను ఎస్పీ జి.కృష్ణకాంత్‌కు అందించారు. పరిశీలించి న్యాయం చేస్తామని ఆయన భరోసానిచ్చారు. కార్యక్రమంలో ఏఎస్పీ సీహెచ్ సౌజన్య, మహిళా పోలీస్‌స్టేషన్ డీఎస్పీ చెంచురామారావు, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులురెడ్డి, ఎస్బీ 2 ఇన్‌స్పెక్టర్ బి.శ్రీనివాసరెడ్డి, ఆర్ఐ రాజారావు, ఫిర్యాదుల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుల్లో కొన్ని..

- నా కుమార్తెకు ఫిలిప్పీన్స్‌లో డాక్టర్ సీట్ ఇప్పిస్తామని బాలరవితేజ అనే వ్యక్తి నమ్మించి రూ.17 లక్షలు తీసుకున్నాడు. విజిటింగ్ వీసా ఇప్పించి మోసగించాడని పొదలకూరురోడ్డుకు చెందిన ఓ వ్యక్తి ఫిర్యాదు చేశాడు.
- నా కుమార్తెకు యూరప్ లక్సెంబర్గ్‌లోని కంపెనీల్లో సూపర్‌వైజర్ ఉద్యోగం ఇప్పిస్తానని మున్వర్, అతని అల్లుడు ఇంతియాజ్, కుమార్తె సబీనాలు రూ.6 లక్షలు తీసుకున్నారు. 17 నెలలు గడుస్తున్నా ఉద్యోగం ఇప్పించకుండా, నగదు తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని సంతపేటకు చెందిన ఓ వ్యక్తి వినతిపత్రమిచ్చాడు.
- నాకు నెల్లూరు నగరానికి చెందిన సంపత్‌తో పెళ్లి నిశ్చయమైంది. అతని ప్రవర్తన బాగోలేకపోవడంతో పెళ్లి రద్దు చేసుకున్నాం. సంపత్ నా వ్యక్తిగత ఫొటోలు, వీడియోలతో ఇబ్బందులు పెడుతున్నాడు. నాకొచ్చిన పెళ్లి సంబంధాలను చెడగొడుతున్నాడని నెల్లూరు రూరల్‌కు చెందిన ఓ యువతి ఫిర్యాదు చేశారు.
- నా వద్ద కావలి పట్టణానికి చెందిన దేవరకొండ సుధీర్ రూ.లక్షకు రూ.3 లక్షల పాతనోట్లు ఇస్తానని నమ్మించి రూ.50 లక్షలు తీసుకున్నాడు. పాతనోట్లు ఇవ్వకుండా, నగదు తిరిగివ్వకుండా ఇబ్బందులు పెడుతున్నాడని పల్నాడు జిల్లా నరసారావుపేటకు చెందిన ఓ వ్యక్తి అధికారుల దృష్టికి తీసుకెళ్లాడు.
- నా కుమార్తె ఆరునెలల క్రితం నెల్లూరు రూరల్ పరిధికి చెందిన ఓ వ్యక్తిని ప్రేమ వివాహం చేసుకుంది. భర్త, అత్తమామలు అదనపుకట్నం కోసం వేధించారు. ఈక్రమంలో నా కుమార్తె మరణించింది. మృతిపై అనుమానాలున్నాయని విచారించి న్యాయం చేయాలని నవాబుపేటకు చెందిన ఓ మహిళ కోరారు.
- అదనపుకట్నం కోసం అత్తమామలు వేధిస్తూ ఇంటి నుంచి గెంటేశారు. కౌన్సెలింగ్ నిర్వహించి కాపురాన్ని చక్కదిద్దాలని బుచ్చిరెడ్డిపాళేనికి చెందిన ఓ మహిళ అర్జీ ఇచ్చారు.
- ముదివర్తి గ్రామానికి చెందిన వ్యక్తి ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమై పలుమార్లు బంగారు, నగదు తీసుకున్నాడు. ఇంకా ఇవ్వాలని లేకుంటే వ్యక్తిగత ఫొటోలు ఇన్‌స్టాగ్రామ్‌లో పెడతానని బెదిరిస్తున్నాడని విడవలూరుకు చెందిన ఓ మహిళ ఫిర్యాదు చేశారు.

నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్



మాట్లాడుతున్న వివిధ సంఘాల నాయకులు

నెల్లూరు రూరల్: ఇండోసోల్ కంపెనీ కోసం ఉలవపాడు మండలం కరేడు గ్రామంలో 8,348 ఎకరాల భూసేకరణకు ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేయాలని రైతు, వ్యవసాయ, కార్మిక, ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు సోమవారం నెల్లూరులో కలెక్టర్ ఆనంద్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ప్రధాన జీవనాధారమైన వ్యవసాయం కంపెనీ స్థాపనతో విధ్వంసమవుతుందని తెలిపారు. ఇది ఆహార భద్రత, ప్రజల జీవనోపాధుల విధ్వంసం తప్ప మరేదీ కాదన్నారు. రైతులు, ప్రజలు గ్రామసభకు హాజరై పంట పొలాలు, నివాస స్థలాలను కంపెనీకి ఇచ్చేది లేదని ఏకగ్రీవంగా తీర్మానం చేశారని గుర్తుచేశారు. ఆ కంపెనీకి ప్రభుత్వం ఇచ్చిన జీఓని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి అజయ్‌కుమార్, వెంగపట్నం రమణయ్య, ఆలూరు తిరుపాలు, వి.రామరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నెల్లూరు(క్రైమ్): ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. పోలీసుల కథనం మేరకు.. నెల్లూరు కోటమిట్టకు చెందిన జలీల్ (32), రేష్మ దంపతులకు ముగ్గురు సంతానం. ఇటీవల వారి నడుమ విభేదాలొచ్చాయి. ఈనెల 9వ తేదీ రాత్రి రేష్మ తన పిల్లలను తీసుకుని ఖుద్దూస్ నగర్‌లోని పుట్టింటికి వెళ్లింది. ఈక్రమంలోనే జలీల్ చనిపోవాలని ఉందంటూ భార్యకు ఫోన్ చేసి చెప్పాడు. దీంతో ఆమె తన అన్నదమ్ములతో కలిసి భర్త ఇంటికి వెళ్లింది. తలుపులు పగులగొట్టి లోనికి వెళ్లిచూడగా జలీల్ ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకుని కనిపించాడు. అతడిని చికిత్స నిమిత్తం నారాయణ హాస్పిటల్‌లో చేర్పించారు. వైద్యుల సూచన మేరకు ఈనెల 11వ తేదీన చెన్నైలోని ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ 13వ తేదీ రాత్రి జలీల్ చనిపోయాడు. మృతుడి బావమరిది షేక్ సికిందర్ సోమవారం చిన్నబజారు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నిమ్మ ధరలు (కిలో)	
పెద్దవి	రూ.24
సన్నవి	రూ.15
పండ్లు	రూ.5

స్నేహితులే హంతకులు

యువకుడి దారుణ హత్య

- విరువూరు పెన్నా ఇసుకలో పూడ్చివేత
- ఆర్థిక వ్యవహారాలే కారణం



మోహన్ చందు (ఫైల్)



వెలికితీసిన మోహన్ చందు మృతదేహం

పొదలకూరు: ఆర్థిక లావాదేవీల వ్యవహారంలో ఏర్పడిన గొడవలను మనసులో పెట్టుకుని నెల్లూరు రూరల్ మండలం యనమలదిన్నె గ్రామానికి చెందిన ఓ యువకుడిని స్నేహితులే అంతమొందించారు. మాట్లాడుకుందామని పిలిచి మద్యం తాగించి దారుణంగా కత్తులు, రాడ్లు, పారతో దాడి చేసి హతమార్చి ఇసుకలో మృతదేహాన్ని పూడ్చి పెట్టారు. పోలీసుల కథనం మేరకు.. యనమలదిన్నెకు చెందిన కె.మోహన్ చందు (21)కు పొదలకూరు మండలం విరువూరుకు చెందిన తరుణ్‌కుమార్‌రెడ్డితో స్నేహం ఉంది. చందు కార్ల కంపెనీలో పనిచేసేవాడు. రెండు కార్లు అమ్మకాలకు రావడంతో తరుణ్‌కు ఇప్పించాడు. అయితే వాటికి సంబంధించిన నగదును అతను ఇవ్వలేదు. ఒక కారు అమ్ముకున్నట్టు సమాచారం. ఈ వ్యవహారంలో చందు, తరుణ్ మధ్య విభేదాలు వచ్చాయి. ఈనెల 10వ తేదీన రాత్రి తరుణ్ మరికొందరితో కలిసి చందును విరువూరు రావాలని ఆర్థిక లావాదేవీల గురించి మాట్లాడుకుందామని పిలిచాడు. చందు వెళ్లగా మాటలు కలిపి పెన్నా వద్ద పూటుగా మద్యం తాగించి హత్య చేశారు. మృతదేహాన్ని ఇసుకలోనే పాతిపెట్టి వెళ్లిపోయారు. చందు కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆదివారం నెల్లూరు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. మృతదేహాన్ని పాతిపెట్టిన స్థలాన్ని గుర్తించారు. సోమవారం నెల్లూరు రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు పర్యవేక్షణలో రూరల్, పొదలకూరు సీఐలు వేణు, శివరామకృష్ణారెడ్డిలు తహసీల్దార్ బి.శివకృష్ణయ్య సమక్షంలో మృతదేహాన్ని వెలికితీయించారు. ఫోరెన్సిక్ వైద్యులు అక్కడే పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : నెల్లూరు
రికవరీ సెక్షన్, రిత్విక్ ఎన్‌క్లేవ్, ఎ.కె. నగర్, నెల్లూరు, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా-524004.

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి ఋణగ్రహీత: శ్రీ వసుపులేటి శ్రీనివాసులు (ఋణగ్రహీత) మరియు శ్రీ అంబటి హజరతయ్య (హామీదారు) వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము రూ. 1,80,273.51 (అక్షరాల ఒక లక్ష ఎనభై వేల రెండు వందల డెబ్బై మూడు రూపాయలు మరియు యాభై ఒకటి పైసలు మాత్రమే) మొత్తంను సదరు నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా తేది 03.05.2025న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని తేది 08.07.2025న స్వాధీనపరచుకున్నారని ఋణగ్రహీత, హామీదారు మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత, హామీదారు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి కెనరా బ్యాంక్, అల్లూరు బ్రాంచ్ వారికి తేది 07.07.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.1,83,074.27 (అక్షరాల ఒక లక్ష ఎనభై మూడు వేల డెబ్బై నాలుగు రూపాయలు మరియు ఇరవై ఏడు పైసలు మాత్రమే) + వడ్డీ ఇతర మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:

ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, అల్లూరు మండలం, ఇందుపూర్ గ్రామపంచాయితీ మరియు గ్రామం, 4వ వార్డు, సర్వే నెం.43, డి.నెం. 3/62 నందు రెసిడెన్షియల్ బిల్డింగ్.హద్దులు: ఉత్తరం: బసవరెడ్డి వెంకట రెడ్డి ఇల్లు, తూర్పు: రాజవీధి, దక్షిణం: రాజవీధి, పడమర: అంబటి వెంకటేశ్వర్లు ఇల్లు. ఈ హద్దులలో 30 అంకణములు లేదా 240 చ॥గ॥ విస్తీర్ణంగల స్థలం మరియు అందులో నిర్మించిన ఇల్లు వసుపులేటి శ్రీనివాసులు ఆధీనంలో ఉండి అనుభవించబడుతుంది.
టైటిల్ హోల్డర్: శ్రీ వసుపులేటి శ్రీనివాసులు.

తేది: 08.07.2025, ప్రదేశం: నెల్లూరు — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్